

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్
- గురజాడ వెంకట అప్పారావు


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 43 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 23-05-2021 ) పేజీలు : 5

/ janaswaramNEWS / 9642067900


## పరిషత్ ఎన్నికల రద్దు హర్షణీయం

### జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు





న్యూస్ ( జనస్వరం ) : ఏప్రిల్ నెలలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రద్దు చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం. ఇది ప్రజాస్వామ్యానికి, స్థానిక స్వపరిపాలనకు ఊపిరిపోసే తీర్పు. ఏడాది క్రితం నోటిఫికేషన్ జారీ చేసి కోవిడ్ పరిస్థితులు కారణంగా ఎన్నికలు రద్దు చేశారు. తిరిగి అదేనోటిఫికేషన్ పై ఏడాది తరువాత జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించడం అంటే ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కినట్లే. ఏప్రిల్ లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టినప్పుడే జనసేన తీవ్రంగా వ్యతిరేకించింది. తాజాగా నోటిఫికేషన్ జారీ చేసి పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వాలని జనసేన విస్పష్టంగా డిమాండ్ చేసింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఎన్నికలు నిర్వహించడానికి సమాయత్తం కావడంతో జనసేన హైకోర్టును ఆశ్రయించింది. తుదకు హైకోర్టు ఈ ఎన్నికలను రద్దు చేయాలని తీర్పు ఇవ్వడం ప్రజాస్వామ్య విజయంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా పంతాలకు, పట్టింపులకు పోకుండా తగిన సమయంలో తాజా నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని జనసేన కోరుతోంది.

## రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి : జనసేన PAC సభ్యులు చిలకం మధుసూధన్ రెడ్డి



అనంతపురం ( జనస్వరం ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతు, చేనేతలకు తీవ్ర అన్యాయం జరిగిందని జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ రాష్ట్ర సభ్యులు చిలకం మధుసూదన్రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోవిడ్ సంక్షోభ సమయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను విస్మరించిందన్నారు. అసెంబ్లీలో వారికివారే పొగుడుకుంటూ ప్రసంగాలు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కరోనా బారినపడి ఆస్పత్రుల్లో బెడ్లు లేక అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వీటి గురించి బడ్జెట్లో కనీసం ప్రస్తావించలేదన్నారు. కులాలు, మతాలుగా విభజించి అదే సంక్షేమం అనే చెప్పే ప్రయత్నం చేయడం విచారకరం అన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలన్నారు. నేతన్న నేస్తం పథకానికి రూ. 190 కోట్లు ప్రకటించారుకానీ ఇది ఏమూలకూ సరిపోదన్నారు. వీటికి రూ.1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల గురించి బడ్జెట్లో నామమాత్రపు ప్రస్తావనే ఉందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు ఇవ్వాలని సిఎం బడ్జెట్ సమావేశంలో ప్రసంగించారని అయితే తమ సొంత గ్రామంలో వైసిపికి ఓటు వేయలేదని 13 మంది పింఛన్లను తొలగించారని చెప్పారు. వీటిపై సిఎంకు లేఖ పంపుతామన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు, రోజూ వారి కూలీలకు ప్రభుత్వం భరోసా కల్పించాలి : జనసేన నాయకుడు అక్కల రామ మోహనరావు




కృష్ణా ( జనస్వరం ) : జన పీడిత బడ్జెట్ అని సీయం గారు భవన నిర్మాణ కార్మికులకు, రోజూవారి కూలీలకు,పేదవాడికి 10 రూపాయిలు ఆశ చూపించి 90 రూపాయిలు పన్నుల రూపంలో లాక్కొంటున్నట్టు ఉందని మైలవరం జనసేన నాయకులు అక్కల గాంధీ మోహనరావు గారు అన్నారు. SC, ST, BC, మైనార్టీ, కాపు, ఇతర అనేక కార్పొరేషన్ లకు వేల కోట్లు డబ్బులు కేటాయించి ఆ నిధులను పక్కదోవ పట్టిస్తున్నారు. కార్పొరేషన్ లో నిధులు లేక ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు, బడుగు బలహీన వర్గాల చదువు కున్న నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం లోన్లు పెటుకోని ఎదురు చుస్తున్నారు. రైతులు పండించిన పంట పొలాలలో మార్కెట్ యార్డులో ధాన్యం వర్షాలకు తడిసి మొక్క వచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయక ఆశతో ఎదురు చూసి ఆత్మహత్య చేసుకొనే పరిస్థితులలో రైతులు ఉన్నారు. వారికి భరోసా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ( మిగతా 3 లో )

## గాజువాక నియోజకవర్గం, యారాడ గ్రామంలో మాస్కులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : యారాడ గ్రామంలో సాయి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో యారాడ గ్రామ ప్రజలకి ఈ కరోనా సమయంలో వారి ఆరోగ్య దృష్ట్యా మాస్కులు, శానిటైజర్, సబ్బులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన నాయకులు 64 వ వార్డు కార్పొరేటర్ శ్రీ దల్లి గోవింద రెడ్డి గారు చేతుల మీదగా ప్రజలకి అందజేశారు. ఆయన మాట్లాడుతూ కరోనా రాష్ట్రంలో విలయ తాండవం చేస్తున్న తరుణంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అత్యవసర పని అయితే తప్ప బయటకి వెళ్లకూడదని మాస్కులు ధరించాలని కోరారు. గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యారాడ గ్రామ నాయకులు, ప్రజలు, పెద్దలు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో నిరంతరాయంగా కరోనా బాధితులకు, నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ



నెల్లూరు ( జనస్వరం ) : హోమ్ ఐసోలేషన్ లో ఉన్న పేషెంట్లకు ఇళ్ళకు, చికిత్స తీసుకుంటూ నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు కోవిడ్ పేషెంట్లు, అటెండర్లకు, దర్గా వద్ద పేదలకు మధ్యాహ్నం నుండి లాక్ డౌన్ కావటంతో జనసేన పార్టీ తరుపున ఆహార పొట్లాలు అందిస్తున్నారు. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారు నెల్లూరు పార్లమెంటరీ ఇన్ చార్జ్ చెన్నారెడ్డి మనుక్రాంత్ గారి పిలుపుతో... కిషోర్ గునుకుల దుగ్గిశెట్టి సుజయ్ ల సౌజన్యంతో భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అశోక్ గారికి ముందుండి నడిపిస్తున్న నా సోదరులు ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్, చిత్తూరు బాలాజీ, కోట బాలాజీ, హేమంత్ లకు అభినందనలు తెలిపారు.

## డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేసిన పత్తికొండ జనసేన పార్టీ నాయకులు




కర్నూలు ( జనస్వరం ) : పత్తికొండ జనసేన పార్టీ తరపున పత్తికొండ డిప్యూటీ తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేసిన పత్తికొండ జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు C రాజశేఖర్ గారు మరియు జనసైనికులు. రాజశేఖర్ గారు మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులను నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటు వైసీపీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న జర్నలిస్టు ఇవ్వాల్సిన అక్రిడేషన్లు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారు అలాగే కరోనా వైరస్ తో మృతి చెందిన జర్నలిస్టులకు 30 లక్షలు ఇవ్వాలి కరోనా బారిన పడిన వారికి ఉచిత వైద్య సేవలు అందించాలి. ( మిగతా 3 లో )

## సంపాదకీయం

ఒక్కడై రావడం... ఒక్కడై పోవడం..
నడుమ ఈ నాటకం...
అంటూ చివరికి మోసేది ఆ నలుగురు
అన్నాడోకవి....
నలుగురు కాదు కదా ఇప్పుడు ఒక్కడు
కూడా రాలేని పరిస్థితి....

ప్రపంచమంతా కరోనా మహమ్మరి తన విశ్వరూపాన్ని చూపిస్తుంటే ప్రతి ఊరు శవాలతో స్మశానాలు నిండిపోతుంటే ప్రతి ఇల్లు సొంతవాళ్ళను పోగొట్టుకొని శోకసంద్రంలో తేలుతుంటే ఆ బాధ ఆ నరకం పడిన వారికే ఎరుక. వయసుతో సంబంధం లేకుండా, లక్షణాలతో సంబంధం లేకుండా రోజుల తేడాతోనే తనువులు చాలించేవారు కొందరైతే... బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలాన్ని వెళ్ళదీస్తున్నవారు మరికొందరు. ఇదంతా ఎందుకు ఏమిటి ఎలా అని లోతుగా ఒక్కసారి ప్రశ్నించుకుంటే...? మనం ఏదైతే పంచుతామో అదే మనకు తిరిగి వస్తుంది అంటారు. ఇక్కడ కూడా అదే జరిగిందేమో.. మనం ఏ బాధనైతే ప్రకృతికి మిగిల్చామో తిరిగి మనకూ అదే బాధను మిగిలించిందేమో మరి. ప్రకృతి భగవంతుని సృష్టి. ఆ ప్రకృతితో కలిసి మనిషిని ఎదగమని పంపిస్తే ఆ మనిషి సంఘ జీవియై తనకున్న బుద్ధి జ్ఞానముతో పాటు రాను రాను దురాశ, అసూయ, ద్వేషం, స్వలాభం మొదలైన దుర్గుణాలకు అలవర్చుకున్నాడు. వీటితో ఇతరులను వంచించడంతో భాగంగా ప్రకృతిని కూడా బలిపశువును చేశాడు. ప్రకృతి అంటే పచ్చని చెట్లు, పారే సెలయేర్లు, నల్లని మబ్బులు, మండే నిప్పు, మోసే భూమి, పక్షులు, జంతువులు మాత్రమే కాదు. వాటితోపాటు మనిషి కూడా... మనిషి కూడా ప్రకృతిలో భాగం. అంతేకాని ప్రకృతి మనిషి కోసం కాదు అనే విచక్షణ కోల్పోయి ప్రకృతిని హింసించడం మొదలు పెట్టాడు. విచక్షణా రహితంగా చెట్లను నరికేయడంతో

# కరోనా – ప్రకృతి – ఓ గుణపాఠం




అడవులు గణనీయంగా తగ్గిపోయి గాలిని శుద్ధిచేసే తీరులేకుండా పోయింది. విపరీతమైన ప్లాస్టిక్ ఉపయోగం.. అవసరమున్నా లేకున్నా వస్తువులు కొనడం పారవేయడంతో చెత్త ఉత్పత్తి రేటు గణనీయంగా పెరగడం.

తన మేధాశక్తితో శాస్త్రసంకేత పరిజ్ఞానంతో పరిశ్రమలు నెలకొల్పి అది వెదజల్లే వాయువులతో కోలుకోలేనంతగా గాలి నీరు ఆహారం కలుషితమవ్వడం. వేగవంతమైన జీవనంలో వాహనాలు వాటికోసం ఉపయోగ ఇంధనాలు. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఎన్నెన్నో.. మానవుని స్వార్థపూరిత ఖాతాలో దీని పర్యవసానమే పర్యావరణ కాలుష్యం భూమి వేడెక్కడం, ఓజోన్ పొర బలహీనతకు గురి కావడంలాంటి వాటికి కారణాలవుతున్నాయి. ఎటు చూసినా కాలుష్యం గాలి, నీరు, భూమి, ఆహారం అన్నీ కలుషితమై మానవ మనుగడే ప్రశ్నార్థకమయ్యింది. ఎప్పుడూ మనిషి జీవితం ప్రకృతితో మమేకమై ఉండాలి. అలాంటిది మనిషి ప్రకృతినే ప్రశ్నార్థకం చేయబోతే మాత్రం అది కన్నెర్రచేస్తుంది. దాని పర్యవసానమే దశాబ్దానికో, శతాబ్దానికోవచ్చే కరువులు, వరదలు, వైరస్సులూ.. ఈ పనిలో భాగంగా కలియుగంలో కల్కి అవతారంగా ఈ కరోనా వైరస్ పర్యావరణాన్ని పరిక్షించే పనిని చేతబట్టి మనిషి మూతికి బట్ట కట్టించి ఇంట్లో కూర్చొబెట్టింది. ఇంకేముంది ఎక్కడివక్కడ బంద్. రాకపోకలు ఆగిపోయాయి. జనజీవన స్థంభిచిపోయింది. వాహనాలు ఫాక్టరీలు మూతబడ్డాయి. కరోనా వైరస్ ప్రజల జీవితాలకు ఒక దుస్వప్నంగా వెంటాడుతున్నా లాక్ డౌన్ ల వంటివి పర్యవరణానికి వరంగా మారాయి. వాతావరణంలో వేడి తగ్గింది. ఎన్నో నదుల నీళ్ళు స్వచ్ఛంగా మారి గాలిలో కాలుష్యం తగ్గి ప్రకృతిలో చెట్టు పుట్ట పక్షి వన్యప్రాణులు ఆనందంగా సంచరిస్తున్నాయి. విషవాయువులు బాగా తగ్గాయి. అందరూ ఇక్కడ అర్థం చేసుకోవలసిదేమంటే మానవాళి ఉనికికి కాలుష్యరహిత పర్యావరణం ఎంతో అవసరం అని గుర్తించాలి. ఇది గుర్తించనంతవరకూ ఇలాంటి ఉపద్రవాలను మానవుడు భరించక తప్పదు. అందుకే కరోనాను అందరూ ఓ గుణపాఠంగా చూడగలిగి ప్రకృతిని ప్రేమించడం తెలుసుకోవాలి.

అందరు బాధ్యతగా మెలగాలి విరివిగా చెట్లు నాటాలి. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. ఇంధనం వాడకం తగ్గించి సైకిళ్ళు ఎలెక్ట్రిక్ బైక్ ల వాడకం, విద్యుత్ ను ఆదాచేయడం, నీరును వృధా చేయకుండా ఉండటం, రసాయన రహిత పంటలు పండించాలి. పేపర్ వాడకం తగ్గించాలి. మొదలైన చర్యలతో మనల్ని మనం కాపాడుకుంటూ ప్రకృతితో మమేకమై వాతావరణాన్ని కలుషితం చేయకుండా ఉండాలి. అప్పుడే మనం ఇలాంటి ఉపద్రవాల బారిన పడకుండా ఉండటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రపంచాన్ని వణికిస్తున్న ఈ కరోనా వైరస్ త్వరలోనే అంతమొంది యదావిధిగా మానవుని జీవన పయనం సంతోషంగా సాగిపోవాలని ఆరోజు త్వరలో రావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

సర్వేజనా సుఖినోభవంతు...


Written By
గీత
ట్విటర్ ఐడి : @Aadhya_2016

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రద్దు హర్షణీయం : కువైట్ జనసేన నాయకులు కాంచన శ్రీకాంత్



న్యూస్ ( జనస్వరం ) : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలరద్దు హర్షణీయం కువైట్ జనసేన పార్టీ నాయకులు కాంచన శ్రీకాంత్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు హర్షణీయం ఇది ప్రజాస్వామ్యానికి స్థానిక స్వపరిపాలనకు ఉసురు పోసే తీర్పు అని, ఏడాది క్రితం నోటిఫికేషన్ జారీచేసి కోవిడ్ పరిస్థితుల కారణంగా ఎన్నికల రద్దు చేశారని, తిరిగి అదే నోటిఫికేషన్ పై ఏడాది తర్వాత జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించడం అంటే ఎన్నికల నియమ నిబంధనలు తుంగలో తొక్కినట్లేనని అన్నారు. ఏప్రిల్ లో ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం తలపెట్టినప్పుడు జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని, తాజాగా నోటిఫికేషన్ జారీ చేసి పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేసిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఎన్నికలు నిర్వహించడానికి సమయత్తం కావడంతో జనసేన హైకోర్టును ఆశ్రయించిందని అన్నారు. తుదకు హైకోర్టు ఎన్నికను రద్దు చేయాలని తీర్పు ఇవ్వడం ప్రజాస్వామ్య విజయంగా భావిస్తున్నామని రాష్ట్రప్రభుత్వం ఇకనైనా పంతాలకు పట్టింపులకు పోకుండా తగిన సమయంలో తాజా నోటిఫికేషన్ జారీచేసి ఎన్నికలు నిర్వహించాలని జనసేన తరపున కాంచన శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నెల్లూరు జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న జనసేన పార్టీ నాయకులు షానవాజ్ గారు




నెల్లూరు ( జనస్వరం ) : ఇసుక పాలెం2 పంచాయతీలో కస్తూరి అనే నిండు గర్భిణికి నెల్లూరు జీజీహెచ్ హాస్పిటల్ లో ఆక్సిజన్ లెవెల్స్ 70కి పడిపోయాయి. ఆమెకు వెంటిలేటర్ ఐసియు బెడ్ తప్పనిసరి పరిస్థితి కావడం వల్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో ఐసియు బెడ్ కాళీగా లేదని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. వెంటనే వేట్ ఆస్పత్రిలో విచారించగా పేషెంట్ కి కరోనా నెగిటివ్ రిపోర్ట్ తీసుకువస్తేనే తీసుకుంటాము అని చెప్పారు. వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ నందు కోవిడ్ పరీక్ష చెయ్యగా నెగిటివ్ రావడంతో సంతోషించిన బంధువులు ప్రైవేట్ హాస్పిటల్ తీసుకువెళ్లారు. అక్కడ తిరిగి కరోన పరీక్ష చేయగా పాజిటివ్ అని తేలింది. భయపడ్డా బంధువులు వెంటనే తిరిగి జి జి హెచ్ కి తీసుకొచ్చి చూపించడం జరిగింది. అక్కడ వారిని అడిగితే కన్ఫామ్ గా చెప్పలేము అని వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో స్పందించిన జనసేన పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షానవాజ్ మాట్లాడుతూ ఇకనైనా వైద్య వృత్తిలో ఉండే కొందరి నిర్లక్ష్య ధోరణి వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఓపికతో బాధ్యతగా వ్యవహరించాలని హాస్పిటల్ లో ఐసియు బెడ్ రూమ్స్ శాతాన్ని పెంచాలని అలాగే ప్రభుత్వం తరపు నుంచి ఉచితముగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ నిండు గర్భిణిని జి జి హెచ్ హాస్పిటల్ నుంచి పొగతోట వరకు తీసుకుని వెళ్ళటానికి ఏడు వేల రూపాయలు ఒక్క అంబులెన్స్ బాడుగ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందోని ఆవేదన వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణ కార్మికులకు, రోజూ వారి కూలీలకు ప్రభుత్వం భరోసా కల్పించాలి

( మొదటి పేజీ తరువాయి )

వైద్యానికి సంబంధించి కరోనా సెకండ్ వేవ్ కొనసాగుతున్న మూడవ దశ ప్రారంభం అవుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థలు హెచ్చరికలు చేస్తున్న దానికి సంబంధించి ఎటువంటి కేటాయింపులు ఏర్పాటు చేయక పోవటం దారుణం అన్నారు. అభివృద్ధికి సంబంధించిన పరిశ్రమలు, నిర్మాణం, గ్రామలలో మౌలిక సదుపాయలు, రవాణా రంగానికి ఎటువంటి కేటాయింపులు చేయలేదు. బడ్జెట్ సీయం జగన్ మోహన్ రెడ్డి అంకెల గారడీ గాను పేదవాడి నడ్డి విరిగినట్లు ఉంది. రోజువారీ కూలీలు గత నుండి ఇసుక లేక పనులు లేక ఆర్థిక ఇబందులు పడుతున్నారు. వారికి భరోసా కల్పించలేదు. పూర్తిగా జన పీడిత బడ్జెట్ గా జనసేన పార్టీ అభివర్ణిస్తుందని అన్నారు.

## గాజువాకలో కరోనా యాక్షన్ సెంటర్ గురించి, ప్రజల సమస్యల గురించి అధికారులకు విన్నవించిన జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : గాజువాక నియోజకవర్గంలో కోవిడ్ యాక్షన్ సెంటర్ ఒకటే ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత వారం రోజులుగా 2nd డోస్ కరోనా టీకా వెయ్యటము లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 4 వార్డులకు(64,74,75&76) సంబంధించిన సుమారు 80,000 మందికి వైద్య సేవలందిస్తున్న ఈ PHCలో ఈ విధముగా ఎందుకు జరుగుతుందో, మిగతా PHCలతో పోల్చుకుంటే మొదటినుండి వాక్సినేషన్ విషయములో గాని టెస్టుల విషయములో గాని ఈ వివక్ష కొనసాగుతుందని అన్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించి ఇకనైనా దినసరి కూలీలు, పేదవారు ఎక్కువగా జీవించే ఈ ప్రాంతములో అవసరం మేరకు వాక్సినేషన్, మరియు కరోనా టెస్టులు జరిగేలా చూడాలని 64వ వార్డు జనసేన నాయకులు కార్పొరేటర్ శ్రీ దల్లి గోవింద రెడ్డి గారు, 75వ కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి గారు తోటి కార్పొరేటర్లు అయిన గంధం శ్రీనివాసరావు గారు, స్థానిక నాయకులు వెంకటరమణారెడ్డి గారితో కలిసి DMHO గారికి వినతి పత్రం అందచేస్తూ సమస్యపై త్వరితగతిన సరిఅయిన చర్య తీసుకోవాలని కోరడం జరిగింది. దీనిపై సానుకూలముగా స్పందించిన DMHO గారు పెదగంట్యాడ PHC లో అవసరమైన అన్ని చర్యలు తీసుకొని ఇకపై ఏ సమస్య రాకుండ చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం భజన చేయడానికి అసెంబ్లీ సమావేశమా ? : జనసేన నాయకులు, లాయర్ జయరాం రెడ్డి



అనంతపురం ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశం చాలా దారుణంగా ఉందని అనంతపురం జిల్లా జనసేన నాయకులు, లాయర్ జయరాం రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రెండో దశ కోవిడ్ చాలా ఉధృతంగా ఉన్న తరుణంలో ప్రజలకు ఏ విధంగా ఆక్సిజన్ అందించాలి, ప్రభుత్వ ఆస్పత్రిలో ఏవిధంగా వైద్య సదుపాయం కల్పించాలని చర్చ జరగకుండా కేవలం సీఎం గారిని పొగుడుతూ కనీసం మాస్కులు ధరించకుండా మీరు రాష్ట్ర ప్రజలకు ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? బాధ్యతగా వ్యవహరించవలసిన మీరే బాధ్యతగా అసెంబ్లీలో ప్రవహించకపోతే? ప్రజలు ఏ విధంగా బాధ్యత ప్రవర్తిస్తారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడో దశ కోవిడ్ ఉధృతంగా ఉంటుందని ఇప్పటికే ప్రపంచ నిపుణులు చెబుతుంటే వాటికి కేటాయింపులు గాని వాటి గురించి సుదీర్ఘమైన చర్చ జరపకుండా... వాటికి సరైన కేటాయింపులు చేయకుండా కేవలం సీఎం గారికి భజన చేయడంతోనే మినిస్టర్లు ఎమ్మెల్యేలు ప్రవర్తించడం చాలా హాస్యాస్పదంగా ఉంది. కేంద్ర పథకాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటూ కేంద్రం కేటాయించిన వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వమే కేటాయించినట్లు చెప్పుకొని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇది చాలా దారుణం బడ్జెట్ సమావేశం చాలా విచారణ కలిగించిందన్నారు. ఈ రోజు అసెంబ్లీ సమావేశంతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే తప్ప ప్రజలకు దీనివల్ల ఎటువంటి మంచి జరగదు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి... కరోనా సెకండ్ వేవ్ ను ఏవిధంగా కట్టడి చేయాలి, మూడో దశ ని ఏవిధంగా ఎదుర్కోవాలో ఆలోచన చేయవలసిందిగా సూచిస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర సీయం గారు రాష్ట్ర మంత్రులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు మొద్దునిద్ర వీడి గొప్పలు మాని క్షేత్ర స్థాయిలోకి వచ్చి ఆసుపత్రిలో జరుగుతున్నటువంటి అవినీతిని నిర్లక్ష్యాన్ని గమనించి ప్రజలకు మంచి చేయాలని సూచిస్తున్నాం. కరోనాతో దేశంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఈ రోజు ప్రజలు చనిపోవడం జరిగింది కనీసం వారికి నివాళులు అర్పించి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రాలేదా ? అని సూటిగా ప్రశ్నించారు.

## ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల రద్దు హర్షణీయం : రేఖగౌడ్



కర్నూలు ( జనస్వరం ) : రాష్ట్రంలో ఏప్రిల్ నెలలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం అని జనసేన పార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక ఛైర్మెన్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏడాది క్రితం నోటిఫికేషన్ జారీ చేసి కోవిడ్ పరిస్థితుల కారణంగా ఎన్నికలు నిలిపి వేస్తే తిరిగి అదే నోటిఫికేషన్ పై ఏడాది తరువాత జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిబంధనలను తుంగలోతొక్కి ఏప్రిల్ లో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టినపుడే జనసేనపార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తుచేశారు. తాజాగా నోటిఫికేషన్ జారీ చేసి పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వాలని జనసేనపార్టీ డిమాండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఎన్నికలను నిర్వహించడం జనసేనపార్టీ హైకోర్టును ఆశ్రయించడం చివరకు హైకోర్టు ఎన్నికలను రద్దు చేయాలని తీర్పు ఇవ్వడం ప్రజాస్వామ్య విజయం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన సమయంలో తాజా నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని పత్తికొండ ఎంపీడీవో గారిని కలిసిన జనసేన నాయకులు



కర్నూలు ( జనస్వరం ) : పందికోన గ్రామంలో కొన్నిచోట్ల సీసీ రోడ్లు లేక, కొన్నిచోట్ల సిసి రోడ్లు ఉన్నప్పటికీ కూడా డ్రైనేజీ కాలువలు మట్టి చెత్త చెదారం పేరుకు పోవడం వల్ల మురికినీరు రోడ్డుపై చేరి దుర్వాసన వస్తుందోని స్థానిక జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాకపోకలకు అంతరాయం కలుగుతుందని పందికోన గ్రామ ప్రజలు జనసేన పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి ప్రజలకు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వెంటనే పనులు మొదలు పెట్టాలని ఎంపీడీవో గారికి మరియు పంచాయతీ సెక్రెటరీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేసిన పత్తికొండ జనసేన పార్టీ నాయకులు

( మొదటి పేజీ తరువాయి )

ఆక్సిజన్ అందుబాటులో ఉంచాలని హాస్పిటల్ నందు ప్రత్యేకంగా బెడ్లు ఏర్పాటు చేయాలని హెల్త్ కార్డులు తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లుకు/కాలేజీ లెక్చరర్స్ కు, మరియు సిబ్బందికి ప్రభుత్వం సహాయం చేపట్టి వారికి 30 కేజీల బియ్యం, నెలకు 5000 వేల రూపాయలు కాలేజీలు,పాఠశాలలు తిరిగి తెరిచే వరకు ఈ సాయం అందించాలి. అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించి,.కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, బాలింతలకు వారికి ఇచ్చే ఆహార కిట్టు ఇండ్లకు అందించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు నూరు భాష, సుధాకర్, ఇస్మాయిల్, తిమ్మప్ప,అంజి, అజయ్, రంగా, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల పేరుతో పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దు : జనసేన నాయకులు అంకేపల్లి అఖిల్




కడప ( జనస్వరం ) : పరీక్షల పేరుతో పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థుల జీవితాన్ని బలి పెట్టొద్దు అని ప్రభుత్వాన్ని రైల్వే కోడూరు జనసేన పార్టీ యువ నాయకులు అంకిపల్లి అఖిల్ కోరడం జరిగింది. అసలే ఇప్పుడు ఉన్న పరిస్థితిలో మన రాష్ట్రంలో రోజుకి దాదాపు 20వేల పైన కరోనా కేసులు అలాగే వందల సంఖ్యలో మరణాలు చూస్తున్నాం. ఇప్పుడున్న పరిస్థితిలో కరోనా సోకిన వారికి ఆసుపత్రులలో సరైన ఆక్సిజన్ లేక చనిపోయిన వారిని కనీసం దహనసంస్కారాలు చేయడానికి కూడా స్మశానంలో తావు లేని అటువంటి పరిస్థితుల్లో మనం ఇప్పుడు ఉంటే ఈ ప్రభుత్వానికి మాత్రం ఎంతసేపు పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలి అనే కోణం పైనే ఉన్నారు. దయచేసి ఈ ప్రభుత్వాన్ని ఒకటే కోరుకుంటున్నాం ఇంకనైనా మీ పంతం వదిలి పరీక్షలు ఆపాలని కోరుకుంటూ పసిపిల్లల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులను కరోనాకు గురి కాకుండా వారిని కాపాడాలని కోరుకుంటున్నాము. ఇప్పుడున్న పరిస్థితుల్లో కరోనా 2 వ దాదాపు 18 ఏళ్లలోపు వారిపై 20% చూపిస్తుండగా, వారికి కూడా చాలా కష్టంగా వైద్య సదుపాయం అందుతోంది. అందువలన పరిస్థితులను అర్థం చేసుకుని పరీక్షలు రద్దు చేసి విద్యార్థులను పై తరగతిలకి వేయవల సిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కూడా పరీక్షలు జరగకుండానే పరీక్ష ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## సిటీ స్కాన్ పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్నారు : నెల్లూరు జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారు



నెల్లూరు ( జనస్వరం ) : జీజీహెచ్‌లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, సీటీ స్కాన్ వాడుకలోకి తీసుకురావాలని జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి కోవిడ్ రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులకు ప్రభుత్వం అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ జొన్నా ప్రభాకర్‌ను కలిసి ఆసుపత్రి సమస్యలపై మాట్లాడారు. జిల్లా ప్రజలందరికీ ఆరోగ్య సంజీవిని పెద్దాసుపత్రేనని, ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, నర్సులు, కాంపౌండర్లు, పారిశుధ్య సిబ్బంది తమ శక్తిమేర కృషిచేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ప్రభుత్వం నుండి అందే అరకొర వసతులతో వీరు శక్తికి మించి పనిచేస్తున్నారని, వీరి జీతాలను ప్రభుత్వం రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. గతఏడాదికోవిడ్‌సందర్భంగాపనిచేసినడాక్టర్లకు, సిబ్బందికి ఇప్పటికీ జీతాలు చెల్లించలేదని, అవి చెల్లిస్తే మరింత మంది వచ్చి ఇక్కడ పనిచేస్తారని సిబ్బంది కొరత ఉండదని తెలిపారు. అదేవిధంగా ఆక్సిజన్ సరఫరా వేగంగా లేనట్లు తాము గుర్తించామన్నారు. నెల్లూరు పొగతోటలో మెడికల్ మాఫియా జరుగుతోందని కొంతమంది డాక్టర్లు అత్యాశకు పోయి పొగతోటలోని కొన్ని ఆసుపత్రుల్లో అనధికారికంగా సుమారు 150 బెడ్లు సమకూర్చి రోజుకు ఒకబెడ్‌కురూ. 40 వేలకు పైగా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. వీటిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. అవసరం ఉన్నా లేకున్నా సీటీ స్కాన్ రాస్తున్నారని, సీటీస్కాన్ సెంటర్లలో లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సీటీ స్కాన్ యంత్రాన్ని వాడుకలోకి తెస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, మోషే, హేమంత్, రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో 100 పడకల కోవిడ్ సెంటర్ అత్యవసర ప్రాతిపాదికన ఏర్పాటు చేయాలి : జనసేన నాయకులు యడ్లపల్లి రాంసుధీర్



కృష్ణా ( జనస్వరం ) : పెడన నియోజకవర్గం పరిధిలో కోవిడ్ 19 రోగుల పరిస్టితి ఘోరంగా ఉందని జనసేన నాయకులు యడ్లపల్లి రాంసుధీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ మహమ్మారి బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్టితులు వస్తే ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సివస్తోంది.గ్రామీణనియోజకవర్గం అయిన పెడనకు 100 పడకల కోవిడ్ సెంటర్ అవసరం ఉంది. నోడల్ అధికారులుగా ఉన్న ఆర్డీఓ స్థాయి అధికారులు సైతం పెడనలో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలు చేశారు. అయితే ఘనత వహించిన మన ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ గారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వల్ల నియోజకవర్గానికి రావాల్సిన కోవిడ్ సెంటర్లు రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నీరు తుడవడానికి అన్నట్టు ఎట్టకేలకు గూడూరులో 25 పడకల కోవిడ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆ కోవిడ్ సెంటర్ లో సామాన్య రోగులకు చోటు ఉందా? అక్కడ కేవలం కోవిడ్ సోకిన ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే చేర్చుకుంటామని చెబుతున్నట్టు తెలిసింది. విపత్కర పరిస్టితుల్లో సేవలు ప్రజలందరికీ సమంగా అందాలి. నియోజకవర్గ కేంద్రం పెడనకు మున్సిపల్ హోదా ఉన్నప్పటికీ కనీసం కోవిడ్ సెంటర్ లేదు. జనసేన పార్టీ తరపున ఒకకే డిమాండ్ చేస్తున్నాం. కొన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం నుంచి సాయం అందకపోయినప్పటికీ సొంత ఖర్చులతోనో, దాతల సాయంతోనో ఎమ్మెల్యేలు కోవిడ్ సెంటర్లు పెట్టించుకుంటున్నారు. శ్రీ జోగి రమేష్ గారు కాసేపు సెటిల్మెంట్లు పక్కన పెట్టి ప్రజల ప్రాణాల మీద దృష్టి సారించాలి. పెడన నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల కోవిడ్ సెంటర్ యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలి. మీవంతు ప్రయత్నం మీరు చేయండి. కోవిడ్ సెంటర్ ఏర్పాటుకు అవసరం అయితే జనసేన పార్టీ తరపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి మేము సిద్దంగా ఉన్నామని అన్నారు. జనసేన పార్టీ అందించే సాయానికి పేరు, కీర్తి కూడా మేము కోరుకోం అని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని కళాశాలల్లో ఎక్కడో ఒక చోట వెంటనే కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయండి. ఆ ఘనత మీదే అని ప్రచారం చేసుకోండి. నియోజకవర్గం ప్రజల ప్రాణాలు కాపాడండి చాలని అన్నారు.

## దివ్యాంగులకు వ్యాక్సిన్ ఇంటి వద్దకే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్న బాపట్ల దివ్యాంగ జనసైనికుడు



గుంటూరు ( జనస్వరం ) : బాపట్ల జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో గంటలనుండి 12 గంటల వరకు బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలోనిరసన చేయడమైనది. ఈ నిరసన ముఖ్య ఉద్దేశం కోవిడ్ ప్రభావం ఎక్కువగా ఉన్నది కావున కోవిడ్ వ్యాక్సిన్ రాష్ట్రంలోని దివ్యాంగుల ఇంటివద్దకే ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం వ్యాక్సిన్ సామాన్య ప్రజలకే అందడం లేదు. ఇక మాలాంటి దివ్యాంగుల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాక్సిన్ కోసం ఆన్లైన్ లో ముందుగా బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి. కానీ, దివ్యాంగులు ఎలా ఆన్లైన్ లో బుక్ చేసుకోవాలో తెలియక అవస్థలు పడుతున్నారన్నారు. జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం దివ్యాంగులకు సరైన వసతులు కల్పించాలని కోరారు. వారికి ఫించన్ తో పాటు కాస్తా ఆర్థిక సహాకారం అందించాలని కోరారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవాలు మృతి : చర్యలు తీసుకోవాలని కోరిన జనసేన నాయకులు




కడప ( జనస్వరం ) : T సుండుపల్లి మండలంలో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే అప్రమత్తం అవ్వాలని జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాసులు హెచ్చరించారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల నిన్న బలి అయిన మూగజీవం సంఘటన దృష్టిలో పెట్టుకొని పెద్దబలిజపల్లి గ్రామంలో ఊరికి చుట్టు ప్రక్కన ప్రాంతాల్లో 11KB విద్యుత్ తీగలు చాలా కింద ఉండడంతో ఒక ఎద్దు మృతి చెందింది. 3 ప్రదేశాల్లో ప్రమాదానికి అతి దగ్గర చేరువలో ముంపునకు మూడు చోట్ల ప్రమాదం పొంచి ఉందని అన్నారు. మరో ఘటన జరగకుండా ముందే విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆ పొలాలకు సంబంధించిన రైతులు భయాందోళనకు గురవుతున్నారన్నారు.

## ఎడ్యుకేషన్ & చారిటబుల్ ఫౌండేషన్ కు నిత్యావసర సరుకులు అందించిన కర్నాటక జనసైనికులు



కర్ణాటక ( జనస్వరం ) : ప్రపంచ చిరంజీవి యువసేన మరియు అఖిల కర్ణాటక పవన్ కళ్యాణ్ యువత ఆధ్వర్యంలో అక్షరమాల ఎడ్యుకేషన్ & చారిటబుల్ ఫౌండేషన్ వారికీ 100kg బియ్యం మరియు 1నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ మాది రాష్ట్రం వేరైనా శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను గుండెల్లో పెట్టుకున్నామని అన్నారు. ఆయన సినిమా జీవితం, రాజకీయ జీవితం రెండు రెండు కళ్ళల్లా భావిస్తామన్నారు. అంతే కాకుండా జనసేన పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను మేము నిరంతరం పాటిస్తున్నామని, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలా ప్రయత్నిస్తున్నామన్నారు. గత సంవత్సరం జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన జనసేవ పిలుపు మేరకు ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యాక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, రాజేష్, దామోదర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మిగనూరు జనసేన నాయకులు




కర్నూలు ( జనస్వరం ) : జనసేన పార్టీ ఇటీవలే కరోనా మహమ్మారి బారిన పడి మరణించిన ఎమ్మిగనూరు నియోజకవర్గం జన సైనికుడు శ్రీ గొల్ల ఉపేంద్ర యాదవ్ గారికి పార్టీ కార్యాలయం నందు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళలా కృషి చేసిన జన సైనికుడు అకాల మరణం మమ్మల్ని ఎంతగానో కలచి వేసిందని జన సైనికుడు మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. జన సైనికుడు శ్రీ ఉపేంద్ర యాదవ్ గారి కుటుంబానికి జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి రేఖ గౌడ్ గారి సహకారంతో ఎల్లవేళలా జన సైనికుడు కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్, షబ్బీర్, సోమశేఖర్ వెంకటేష్ రషీద్ మల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ దాతలకు అభినందనలు తెలిపిన మైలవరం జనసేన ఇంచార్జ్ అక్కల రామమోహన్ రావు ( గాంధీ )



కృష్ణా ( జనస్వరం ) : ఈ కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్ అందిస్తున్న మెగాస్టార్ చిరంజీవి రామ్ చరణ్ గారికి జనసేన రాష్ట్రఅధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామమోహనరావు ( గాంధీ ) గారు అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ఎంతో మంది ప్రజలు ఆక్సీజన్ అందక ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారు. వారికి ప్రాణాలు కాపాడాలి అని అండగా ఉండాలని నిర్ణయం తీసుకోవటం మీ ఔన్యత్యాన్ని చూపారు. తెలుగు రాష్టాలు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ప్రతి జిల్లాకి ఒక ఆక్సీజన్ బ్యాంకు ఏర్పాటు చేయటం జరుగుతుంది. 25 సంవత్సరాలకు ముందు కుటంబంలో రక్తం ఇవ్వాలి అంటే అందరు భయం పడే రోజులు చిరంజీవి పిలుపు మేరకు అభిమానులు అభిమానించే వారు ముందుకు వచ్చి రక్తం దానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడగలిగారు. కళ్ళు లేక చూడ లేని వారికి నేత్ర దానం ద్వారా చూపుని ఇచ్చారు. 9.50 లక్షలు మందికి రక్తం దానం 7 వేల మందికి నేత్ర దానం ఇప్పటివరకు చేసి ప్రాణ దాతలు అయ్యారు. గడిచిన 40 సంవత్సరాలనుండి రాష్టంలో అనేకసార్లు వరదలు వచ్చినప్పుడు అలాగే పేదవారికి ఆరోగ్యం విషయంలో గాని చదువుకొనే విషయంలో ఆర్ధికంగా ఆదుకోవటం జరిగింది. ఇటీవల కాలంలో సినీపరిశ్రమకు సంబందించిన కార్మికులకు కరోనా కాలంలో నిత్యావసర సరుకులు ఇవ్వటం ఇబ్బందులలో వున్నవారికి ఆర్ధికంగా తోటి హీరోలతో కలసి ఆదుకోవటం జరిగింది. ఎపుడు ఎదుటి వారి మంచికోరుకునే చిరంజీవి,రాంచరణ్,నాగబాబు, చిరంజీవులుగా ఉండాలని కోరుకుంటున్నాము. మీకు ప్రత్యేకించి పవన్ కళ్యాణ్ తరుపున జనసేన పార్టీ తరుపున ప్రజల తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

## జనసేన పార్టీ అధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి మాస్క్ లు పంపిణీ చేసిన జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆమదాలవలస మండలంలో జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు గారి ఆధ్వర్యంలో కరోనా వ్యాప్తి చెందకుండా అహర్నిశలు పనిచేస్తు లా అండ్ ఆర్డర్ ను గాడిలో పెట్టి ఎంతగానో కృషి చేస్తున్న పోలీస్ సిబ్బందికి మాస్కులు శానిటైజర్స్ సబ్బులు ఇవ్వడం జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్స్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మాస్కులు శానిటైజర్లు హాండ్ గ్లౌసెస్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్మథ రమేష్, శివ, శ్యామ్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయిన ప్రజలకు నిత్యావసర సరుకులు అందించిన ఆత్మకూరు ఇంచార్జ్ శ్రీ నలిశెట్టి శ్రీధర్




ఆత్మకూరు ( జనస్వరం ) : కరోనా మహమ్మారి విజృంభణతో ఉపాధి కోల్పోయి విలవిలలాడుతున్న A.S పేట మండలం, పొనుగుపాడు గ్రామంలోని S.C కాలనీలో ఆత్మకూరు జనసేన పార్టీ ఆద్వర్యంలో, ఈ రోజు బియ్యం, కూరగాయలు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. నలిశెట్టి శ్రీధర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తోందని, ప్రజలు కూడా కూలీ పనులకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండడం వల్ల జీవనోపాధి కరువైందని అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు జనసేవ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసైనికులు శివ, బాబులు తదితరులతో కలసి నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ పాల్గొనడం జరిగింది.

## ఎంపీటీసీ జెడ్పిటీసీ ఎన్నికల రద్దు హర్షనీయం : జగ్గయ్యపేట జనసేన నాయకులు బాడీశ మురళీకృష్ణ




కృష్ణా ( జనస్వరం ) : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రద్దు హర్షనీయం అని జనసేన పార్టీ నియోజకవర్గ నేత బాడీశ మురళీకృష్ణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం. ఇది ప్రజాస్వామ్యానికి స్థానిక స్వపరిపాలనకు ఉసురు పోసే తీర్పు అని అన్నారు. ఏడాది క్రితం నోటిఫికేషన్ జారీ చేసి కోవిడ్ పరిస్థితుల కారణంగా ఎన్నికలు రద్దు చేశారు. తిరిగి అదే నోటిఫికేషన్ పై ఏడాది తరువాత జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించడం అంటే ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కినట్లే ఏప్రిల్ లో ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం తలపెట్టినప్పుడే జనసేన తీవ్రంగా వ్యతిరేకించింది. తాజాగా నోటిఫికేషన్ జారీ చేసి పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేసింది అయినా రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఎన్నికలు నిర్వహించడానికి సమయత్తం కావడంతో జనసేన హై కోర్ట్ ను ఆశ్రయించింది. తుదకు హైకోర్ట్ ఈ ఎన్నికను రద్దు చేయాలనీ తీర్పు ఇవ్వడం ప్రజాస్వామ్య విజయంగా భావిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా పంతాలకు పట్టింపులకు పోకుండా తగిన సమయం లో తాజా నోటిఫికేషన్ జారీచేసి ఎన్నికలు నిర్వహించాలని జనసేన తరపున బాడీశ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కరోనా రాకుండా గ్రామాన్ని శానిటైజేషన్ చేసిన ఆముదాలవలస జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ సొట్టవానిపేట TGR నగర కాలనీలో జనసేన పార్టీ తరుపున వీధిలో బ్లీచింగ్ పౌడర్ తో ఇంటింటికి శానిటైజేషన్ చేయడం జరిగింది. అలాగే అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. జనసైనికులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటివద్దనే ఉండాలని కోరారు. మాస్కులు ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ శానిటైజర్ వాడాలని కోరారు. అత్యవసరమైతే బయటికి రండి అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పకుండా కరోనా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మాస్క్ పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, సింహాచలం, దుర్గ భాను, త్రినాధ రావు, చిట్టి బాబు, లక్ష్మణ్, గణేష్ ధనుంజయరావు (బన్నీ) తదితరులు పాల్గొన్నారు.


జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

### పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl